మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

మంగళవారం TUESDAY 3.6.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 14 || సంచిక (Issue): 359 || వెల (Price) రూ.6.50


## రాష్ట్రావతరణ సందర్భం.. రజతోత్సవ సంరంభం





డాలస్‌లోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న కేటీఆర్

# మూడేండ్లలో అధికారం..

# కేసీఆరే సీఎం

**పొజిషన్‌లో ఉన్నా.. అపొజిషన్‌లో ఉన్నా మాకు తెలంగాణే ఫస్ట్**

- హేళన చేసిన చోటే సగర్వంగా విజయకేతనం ఎగరేసినం
- దేశ చరిత్రలో మోస్ట్ సక్సెస్ ఫుల్ స్టార్టప్ స్టేట్‌గా తెలంగాణ
- రాష్ట్రాన్ని ఇండియాకు ఆర్థిక ఇంజిన్‌గా మార్చింది కేసీఆరే
- ఎన్నికల్లో ఓట్లు సాధించడంలో వెనుకబడ్డామేమో గాని, తెలంగాణను ప్రేమించడంలో ఎన్నడూ వెనుకబడలేదు
- బీఆర్ఎస్ పాలనలో మితిమీరిన అప్పులేమీ చేయలేదు
- ఆర్థిక క్రమశిక్షణను ఏనాడు కూడా అతిక్రమించలేదు
- మూర్ఖ వాదన వీడి మేడిగడ్డ బరాజ్‌కు రిపేరు చెయ్యాలె
- డొనాల్డ్ ట్రంప్ తీరుతో తెలుగు విద్యార్థుల ఇబ్బందులు
- వారికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది
- అవసరమైతే అమెరికాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తం
- డాలస్ సభలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పెట్టుబడులతో జన్మభూమి రుణం తీర్చుకోవాలని పిలుపు
- ఎన్నారైలు అంటే నాన్ రెసిడెంట్ ఇండియన్ కాదు.. నెసెసరీ రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని కొత్త నిర్వచనం

**అమెరికాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ, బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సంబురాలు**

*నిన్న ఎల్కతుర్తి..నేడు డాలస్! అక్కడా ఇక్కడా సభాస్థలి చాలనంత జనం. లోపలా బయటా అదే ఉరకలెత్తే ఉత్సాహం. దిక్కులు ప్రతిధ్వనించే నినాదాలు. ఉద్వేగం ముప్పిరిగొన్న రోమాంచిత సన్నివేశాలు. ఒక మహాఖండంలో దూరాభారం మరిచి ఎక్కడెక్కడినుంచో ఒక జాతరకు వచ్చినట్టు.. జన సముద్రం అలలు ఉరకలెత్తినట్టు.. సమూహాలు సమూహాలుగా తరలివచ్చిన జనం. ఒక పండుగ చేసుకున్నట్టు ఆత్మీయ ఆలింగనాలు. ప్రేమపూరిత కరచాలనాలు. ఇదీ తెలంగాణ అంటే. ఇదీ ఉద్యమం నాటి స్ఫూర్తి చెక్కు చెదరలేదనే సంకేతం. ఇదీ నివురుగప్పిన నిప్పు మళ్లీ జ్వలించబోతున్న సూచన. ఇక్కడ రాష్ట్రంలో ఆత్మలేని అవతరణ ఉత్సవాలు పేలవంగా బేలతనాన్ని సంతరించుకుంటే, ఖండాతరాల అవతల అవే ఉత్సవాలు మహోత్సాహంగా అంగరంగ వైభవంగా జరిగాయి. ఇంటి పార్టీ ఎక్కడుంటే అక్కడే తెలంగాణ అని కుండబద్దలు కొట్టాయి. నిన్న ఎల్కతుర్తి ..నేడు డాలస్.. తెలంగాణ అంటే.. ఏ పార్టీయో..విస్పష్టంగా తేల్చి చెప్పాయి. చరిత్ర సరళరేఖ కాదు, కాలగమనం శిలాసదృశం కాదు. నిత్య నిరసనకారులకు, మేధోపైత్య ప్రవాచకులకు , పచ్చప్రచార విదూషకులకు మింగుడు పడని నిజమిది!!*

*కేసీఆర్ మాట ఇస్తే నెరవేర్చి తీరుతారనే విశ్వాసం తెలంగాణ ప్రజల్లో అచంచలంగా ఉన్నది. కేసీఆర్ అంటేనే విశ్వాసానికి చిరునామా! కేసీఆర్ నినాదం ఇస్తే అది సంచలనం.. కేసీఆర్ విధానాన్ని ప్రకటిస్తే అది విప్లవం. -కేటీఆర్*

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : పొజిషన్‌లో ఉన్నా.. అపొజిషన్‌లో ఉన్నా తమకు తెలంగాణే ఫస్ట్ అని, ఇండియానే ఫస్ట్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పునరుద్ఘాటించారు. 'బీఆర్ఎస్ అధికారంలో ఉండొచ్చు.. ప్రతి పక్షంలో ఉండొచ్చు కానీ.. అక్కడ ఉన్నది మన తెలంగాణే' అని పేర్కొన్నారు. పదేండ్ల పాలను బరువుగా భావించలేదని, బాధ్యతగా స్వీకరించామని › 2వ పేజీలో



*తెలుగువారికి రెండు రాష్ట్రాలు కాదు.. మూడు ఉన్నాయని టెక్సాస్‌ను చూస్తే అనిపిస్తున్నది. బీఆర్ఎస్ రజతోత్సవాలు నిర్వహించాలన్న చర్చ జరుగుతున్న సందర్భంలో ఎన్నారైలంతా ఏకగ్రీవంగా సూచించిన నగరం డాలస్. ఓ వైపు రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, మరోవైపు పార్టీ రజతోత్సవ వేడుకలను చూస్తుంటే నాకు అమెరికాలో ఉన్నట్టు లేదు.. తెలంగాణలోనే ఉన్నట్టున్నది. -కేటీఆర్*

# దద్దరిల్లిన డాలస్

**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు విజయవంతం**

- విదేశాల్లో భారీ బహిరంగ సభగా రికార్డు
- దేశం బయట భారతదేశ ప్రాంతీయ పార్టీ ఇంత పెద్ద సభ నిర్వహించడం తొలిసారి
- పరిమితికి మించి తరలివచ్చిన ఎన్నారైలు
- రజతోత్సవ సంబురాల ద్వారా తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, తన విజయవంతమైన ప్రస్థానాన్ని ప్రపంచానికి చాటిన బీఆర్ఎస్
- తెలంగాణ విజయగాథను ఆవిష్కరించి ప్రతి ఒక్కరి మనసు గెలుచుకున్న కేటీఆర్
- కేటీఆర్ చారిత్రక ప్రసంగానికి ఎన్నారైలు ఫిదా
- చప్పట్లు, కేరింతలతో మార్మోగిన ప్రాంగణం
- బతుకమ్మ, సాంస్కృతిక కార్యక్రమాల ధూంధాం
- గోరటి, రసమయి, మధుప్రియ పాటలకు కదంకలిపి పదంపాడి వన్స్‌మోర్ అన్న ఎన్నారైలు › 3

**'మిస్ ఇంగ్లండ్‌తో.. మిస్ బిహేవ్' నిజమే!**

# లండన్‌కి వస్తా.. హుక్‌మీ అప్!

- మనం ఏకాంతంగా గడుపుదామని ప్రపోజల్
- హైదరాబాద్ మిస్ వరల్డ్ ఈవెంట్‌లో మ్యాగీతో గుర్తు తెలియని వ్యక్తి అసంబద్ధమైన ప్రేలాపనలు
- ప్రఖ్యాత 'గార్డియన్' డైలీతో వాపోయిన మ్యాగీ
- మిగతా పోటీదారులదీ తన పరిస్థితేనని ఆరోపణ
- ఈ విషయాన్ని వాళ్లే మెసేజ్‌లు పెట్టారని వెల్లడి
- నవ్వుల వెనుక కన్నీళ్లు ఉంటాయంటూ ఆవేదన



(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): 'మిస్ ఇంగ్లండ్‌తో.. మిస్ బిహేవ్' ఉదంతంలో కీలక పరిణామం చోటు చేసుకొన్నది. మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ ఆరోపణలు నిరాధారమైనవని, ఆమె వ్యాఖ్యలను ప్రచురించిన టాబ్లాయిడ్ (దిసన్)కు అంత ప్రాధాన్యం లేదని అంటూ పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ సహా ప్రభుత్వ పెద్దలు ఇంతకాలం కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. అయితే, హైదరాబాద్‌లో › 6వ పేజీలో






## మరో మూడు కోడెలు మృతి

**ఆరు కోడెల పరిస్థితి విషమం**

**రాజన్న ఆలయ గోశాలలో ఆగని మృత్యుఘోష**

› 6


